సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4
బుధవారం 15 ఏప్రిల్ 2026

# గాజుల పద్మజాకు అరుదైన గౌరవం..!!



బార్ కౌన్సిల్ అధ్యక్షురాలిగా గాజుల పద్మజ ఎన్నిక హర్షణీయం.

లాయర్లు, శ్రేయోభిలాషుల అభినందనలు

మహిళా న్యాయవాది బార్ కౌన్సిల్ అధ్యక్షురాలు కావడం హర్షణీయం

అనంత చరిత్రలో ఇదో సువర్ణ అధ్యాయం..

# దుప్పి ని కోసి కూర వండారా?

గాయంతో అల్లాడుతున్న దుప్పి ని "హలాల్" చేసి, నాలుగు కాళ్లు వేరుచేసి... తల వెన్నుముక వదిలేసిన వైనం..!!

సంబంధిత శాఖ అధికారులు... తల, వెన్నుమొక ను దహనం చేసి చేతులు దులుపుకున్నారా.

పోస్టుమార్టం నిర్వహించకుండానే తతంగం పూర్తి చేయడంపై అనుమానాలు.

గోరంట్ల మండల సరిహద్దు లోని రెండు గ్రామాలకు చెందిన... 5 మంది దుప్పి మాంసం పంచుకున్నట్లు పుకార్లు.


అలాంటిది ఏమీ లేదని కొట్టి పారేస్తున్న ఫారెస్ట్ అధికారులు.

గోరంట్ల మండలంలో ఆలస్యంగా వెలుగు చూసిన దుప్పి ఘటన.

జిల్లా స్థాయి అధికారులు విచారణ జరిపితే వాస్తవాలు వెలుగు చూసేనా.

గోరంట్ల ఏప్రిల్ 14 సీమ వార్త.

రోడ్డు దాటుతుండగా ప్రమాదవశాత్తు గుర్తుతెలియని వాహనం ఢీకొని స్వల్పంగా గాయపడి ప్రాణాలతో బయటపడి కన్నీరు పెట్టుకుంటున్న ఆ దుప్పిని గమనించిన మరికొందరు మానవత్వం చూపక కోసి కూర వండితే ఎంత బాగుంటుంది అనే ఆలోచనతో పాపం ఆ దుప్పిని పట్టుకుని గొంతు కోసి మాంసం పంచు కొని ఎంజాయ్ చేయడం ఎంతవరకు సమంజసమని పలువురు జంతు ప్రియులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటన గోరంట్ల మండలంలోని కదిరి గోరంట్ల ప్రధాన రహదారిలో గత ఐదు రోజుల క్రితం - మిగతా 3లో







# వీర జవాన్ మురళి నాయక్..... త్యాగం వెలకట్టలేనిది

గోరంట్ల మండలం కల్లి తండాలో ఘనంగా వీర జవాన్ మురళి నాయక్ వర్ధంతి వేడుకలు

పాల్గొని నివాళులు అర్పించిన....జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్



గోరంట్ల ఏప్రిల్ 14:సీమ వార్త

దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమర జవాన్ మురళి నాయక్ త్యాగం మరువలేనిదని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ కొనియాడారు. గోరంట్ల మండలం,కల్లితాండాలో నిర్వహించిన మురళి నాయక్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మురళి నాయక్ వంటి వీరులు జిల్లాకే గర్వకారణం. వారి కుటుంబానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. దేశం కోసం ప్రాణాలర్పించిన వారి స్ఫూర్తిని యువత కొనసాగించాలి. ఈ కార్యక్రమంలో గోరంట్ల తహసీల్దార్ మధు నాయక్, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొని అశ్రు నివాలర్పించారు.

# అంబేద్కర్ ప్రస్తావన లేకుండా.... బాబు ప్రసంగం ఉండదు..!!

....ఆయన ఆశయాలకు అనుగుణంగానే మా ప్రభుత్వ పాలన ఉంటుందిలి

...అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీతలి

....నసనకోటలో అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సునీతలి

....జగన్ పాలనలో రాజారెడ్డి రాజ్యాంగం మాత్రమే కనిపించిందన్న సునీత



# అంబేద్కర్ వేడుకలు ఆదరహో..!!

సైకిల్ తో విద్యకు వేగం అనే నినాదంతో మంత్రి సత్యకుమార్ సైకిళ్ల పంపిణీ.

విద్యార్థులకు 2098 సైకిళ్లు పంపిణీ చేసిన మంత్రి.

జిల్లా కేంద్రంలో జానకిరామయ్య ఫంక్షన్ హాల్లో కలెక్టర్, ముఖ్య అతిథిగా వేడుకలు.

అంబేద్కర్ ఆశయాలతో విద్యార్థులు, యువత ముందుకు సాగాలని వక్తల పిలుపు

క్రమశిక్షణ పట్టుదల ఉంటే మీ విజయాన్ని ఎవరూ ఆపలేరు

విద్యార్థులతో మంత్రి సత్యకుమార్ యాదవ్





( శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి--- సీమవార్త ):

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఊహించనంత పెద్ద ఎత్తున పండుగ వాతావరణంలో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను గుర్తుచేసుకున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా - మిగతా 3లో



# దుప్పి ని... కోసి కూర వండారా..??

-మొదటిపేజీ తరువాయి

చోటుచేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. వివరాల్లోకెళితే కోరేవాండ్లపల్లి క్రాస్ సమీపంలో ఒక కోళ్లఫారం వద్ద గత ఐదు రోజుల క్రితం ఒక దుప్పి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో స్వల్పంగా గాయాలపాలు అయింది. అయితే ఈ నేపథ్యంలో ఆ దుప్పి అక్కడ నుంచి తప్పించుకొని పొలాల మీదుగా వెళుతూ కోరేవాళ్ళపల్లి క్రాస్ నుంచి కమ్మలమండ్లపల్లి గ్రామానికి వెళ్లే దారిలో ఒక కుంట వద్ద గాయంతో ఆగి ఉన్న దుప్పిని దారి వెంట వెళుతూ ఆ ప్రాంతానికి చెందిన ఓ ప్రముఖ పార్టీ నేత చూసి సంబంధిత అధికారులకు సమాచారం చేరవేసినట్లు తెలుస్తోంది.సమాచారం తెలుసుకున్న ఆ సంబంధిత అధికారులు ఆ ప్రాంతానికి చేరుకున్నారని గాయపడ్డ దుప్పి వారిని చూసిన సందర్భంలో ఆ దుప్పి పారిపోవడంతో మరి ఏమీ చేయలేక వెనుతిరిగినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో గాయపడ్డ దుప్పి కనిపించిన ప్రాంతంలోని ఒక మామిడి తోపులో ఇదే మండలంలోని మండల సరిహద్దులో గల రెండు గ్రామాలకు చెందిన ఐదు మంది వ్యక్తులు గాయపడ్డ దుప్పిని గమనించి దాన్ని పట్టుకొని గొంతు కోసి ( హలాలు చేసి ) మాంసం ఎక్కువగా ఉన్న నాలుగు కాళ్లు మరియు తొడల వరకు వేరుచేసి తల మరియు వీపు భాగాన్ని అక్కడే వదిలేసినట్లు విశ్వసనీయ సమాచారం.ఈ నేపథ్యంలో ఈ సమాచారం ఆలస్యంగా తెలుసుకున్న సంబంధిత అధికారులు ఆ మామిడి తోట వద్దకు చేరుకుని అక్కడే కట్టలు పేర్చి ఈ నెల తొమ్మిదవ తేదీన దహనం చేసినట్లు తెలుస్తోంది.



**ఫారెస్ట్ రేంజర్ వివరణ...**

దుప్పి ప్రమాదానికి లోనై చనిపోయిన సంఘటనపై మా సిబ్బంది పోస్టుమార్టం చేపించి అనంతరం దహన సంస్కారాలు చేసినట్లుగా నాకు రిపోర్టు ఇచ్చారని బుకపట్నం రేంజర్ యామిని సరస్వతి తెలిపారు. అయితే వాస్తవ విషయాలు మీ సిబ్బంది రిపోర్టు ఇచ్చిన నివేదికలకు విరుద్ధంగా ఉన్నాయని ప్రశ్నించగా వెంటనే ఈ సంఘటనపై విచారణ జరుపుతామని పేర్కొన్నారు.

**అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ వివరణ ...**

గాయపడ్డ దుప్పి కోసం వెతికిన మాట వాస్తవమేనని అది మాకు దొరకలేదని అనంతరం ఒకటి రెండు రోజుల తర్వాత తీవ్రంగా గాయపడి ఒక తోటలో పడి ఉందన్న సమాచారం తెలుసుకొని అక్కడికి చేరుకొని పోస్టుమార్టం కోసం డాక్టర్ కు వీడియో కాల్ ద్వారా చూపిస్తే పూర్తిగా శరీర భాగం లేదు కాబట్టి పోస్ట్ మాత్రం చేయలేనని డాక్టర్ చెప్పడంతో ఆ తోటలోనే దహన సంస్కారాలు చేసినట్టు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చంద్ర నాయక్ తెలిపారు..

**పశు వైద్య డాక్టర్ వివరణ...**

దుప్పి గాయపడినట్లు అటవీ శాఖ అధికారులు సమాచారం ఇచ్చిన మాట నిజమేనని అయితే వాళ్లు నాకు వీడియో కాల్ చేసి చూపించలేదని కేవలం ఫోటోలు మాత్రమే పెట్టారని సంఘటన స్థలానికి నేను వెళ్లలేదని పంపిన ఫోటోలు చూసి పోస్టుమార్టం చేయడానికి తల, వీపు మాత్రమే ఉన్నాయని అలాంటి సందర్భంలో చేయలేము అని చెప్పినట్లు డాక్టర్ చంద్ర తెలిపారు.

**గాయపడ్డ దుప్పిని చూసిన ప్రత్యక్ష సాక్షి వివరణ...**

తన స్వగ్రామానికి వెళుతున్న సమయంలో మార్గ మద్యంలోని ఓ కుంట స్వల్పంగా గాయపడ్డ దుప్పిని చూసి సంబంధిత ఫోన్ చేసి సమాచారం ఇచ్చినట్లు మండలానికి చెందిన ప్రముఖ ఓ రాజకీయ నేత ప్రత్యక్ష సాక్షి తెలిపారు.ఏది ఏమైనా గాయపడ్డ దుప్పి ని చూసిన అధికారులు ఎలాగోలాగా పట్టుకుని చికిత్సలు చేసి ఉంటే ఆ దుప్పి ప్రాణం పోయేది కాదు వేటగాళ్ల భారి న పడి వారి ఇళ్లలో కూర అయ్యేది కాదని పలువురు జంతు ప్రియులు చర్చించుకుంటున్నారు.ఈ సంఘటనపై జిల్లాస్థాయి అధికారులు సమగ్ర దర్యాప్తు జరిపితే వాస్త విషయాలు వెలుగు చూస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఓవర్ నైట్ స్టార్‌గా డాక్టర్ విక్రాంత్ సింగ్

**కరీంనగర్ :** కరీంనగర్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యూరోఫిజిషియన్ డాక్టర్ విక్రాంత్ సింగ్ ఠాకూర్ 100 మంది పేద విద్యార్థులకు రూ. 10 లక్షల స్కాలర్‌షిప్ ప్రకటించి పెద్ద మనసును చాటుకున్నారు. ఒక్కో విద్యార్థికి రూ. 10 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. తాను కూడా పేద కుటుంబం నుంచి వచ్చానని.. పేద విద్యార్థుల చదువుకు సాయం చేసి సమాజ అభివృద్ధికి తన వంతు తోడ్పాటునందిస్తానని ఆయన వెల్లడించారు. ఈ నిర్ణయంపై సోషల్ మీడియాలో ప్రశంసలు లభిస్తున్నాయి. కరీంనగర్ పట్టణానికి చెందిన డాక్టర్ విక్రాంత్ సింగ్ ఠాకూర్ ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ప్రముఖ న్యూరాలజిస్ట్, న్యూరోఫిజిషి యన్ అయిన ఆయన.. పట్టణంలో టైమ్ న్యూరోకేర్ హాస్పిటల్ నడుపుతు న్నారు. తన వద్దకు వచ్చే పేషెంట్లకు మందులతో కన్నా.. మంచి మాటలతో రోగాన్ని నయం చేస్తూ మంచి పేరు తెచ్చు కున్నారు. ఇక క్యాన్సర్ కారకాలు, పేపర్ ప్లేట్ల వినియోగం, ఆహార పదార్థాలపై వీడియోలు చేస్తూ సమాజంలో అవగహన కల్పిస్తున్నారు. తాజాగా.. డాక్టర్ విక్రాంత్ సింగ్ మంచి మనసు చాటుకున్నారు. 100 మంది పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు స్కాలర్‌షిప్ ఇస్తానని ప్రకటించారు. ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున రూ.10 లక్షలు ఇవ్వనున్నట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. చాలా మంది పేద విద్యార్థులు ఉంటారని.. వారిని ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. సమాజహితం కోసం తాను ఈ పని చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు.'100 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున రూ.10 లక్షలు స్కాలర్‌షిప్ ఇస్తా. ఏ ఒక్కరిని కూడా నేను సెలక్ట్ చేయను. కరీంనగర్‌లో 66 డివిజన్లు ఉన్నయ్. అక్కడ ప్రజా ప్రతినిధులు ఉన్నారు. ఒక్కొక్కరు ఒక్కో స్టూడెంట్ చొప్పున 66 మందితో పాటు మిగతా 34 మందిని కూడా ప్రజా ప్రతినిధులే సెలెక్ట్ చేస్తారు. ఎందుకంటే నిజమైన పేదలు ఎవరో వారికే తెలుస్తుంది. ఇది ఎందుకు చేస్తున్నానంటే.. నేను ఒక పేద కుటుంబం నుంచి వచ్చా. నా మామయ్యలు, బాబాయ్‌లు, స్నేహితులు ఆర్థికంగా సాయం చేయటం వల్లే నేను ఇవాళ మీ ముందు ఇలా ఉన్నా. నాలాంటి వాళ్లు ఈ సమాజంలో చాలా మందే ఉన్నారు. మన పిల్లల కంటే బాగా చదివే వాళ్లున్నారు. కానీ వాళ్ల వద్ద డబ్బులుండవు. బుక్స్, యూనిఫాం, ఫీజు కట్టడానికి డబ్బులుండవ్. వాళ్లకు మన హెల్ప్ అవసరం. మనం కాకపోతే ఎవరు సాయం చేస్తరు. అందుకే 100 మందికి సాయం చేస్తున్నా.వాళ్లు నాకంటే గొప్ప డాక్టర్స్‌గా తయారవుతారని ఆశించి ఈ ప్రయత్నం చేస్తున్న. దీని వల్ల సమాజం బాగుంటుంది. అందుకే ఈ పని చేస్తున్న. అంతకు మించి మరో ఉద్దేశం లేదు. నేనొక చిన్న డాక్టర్‌ను.. రూ.10 లక్షలు నాకు చాలా పెద్ద అమౌంట్. సమాజంలో గొప్పవాళ్లు, సంపన్నులు చాలా మంది ఉన్నారు. వాళ్లు కూడా ముందుకు వచ్చి ఇలాంటి యాక్టివిటీస్ చేయాలి. అప్పుడే మంచి సొసైటీ ఏర్పడుతుంది. రేపు ఈ సొసైటీలో ఉండేది మనం కాదు. మన పిల్లలు. మన దగ్గర డబ్బుండి.. సొసైటీ బాలేనప్పుడు.. మన పిల్లలు కూడా హ్యాపీగా ఉండలేరు. శ్రీలంక, పాకిస్థాన్ పరిస్థితి చూస్తే మీకే అర్థమవుతుంది. ఆ దేశాల్లో డబ్బున్న వాళ్లు చాలా మంది ఉన్నా.. సమాజంలో బాగా లేకపోటవం తో వాళ్లు కూడా సేఫ్‌గా లేరు.' అని డాక్టర్ విక్రాంత్ సింగ్ తెలిపారు,డాక్టర్ విక్రాంత్ సింగ్ నిర్ణయంపై సోషల్ మీడియాలో ప్రశంసలు కురుస్తున్నాయి. సామాజిక బాధ్యత మాటల్లో కాదని.. చేతల్లో చేసి చూపిస్తున్నారని కామెంట్లు పెడుతున్నారు. నిజంగా గొప్పోడివి సామీ అంటూ కొనియాడుతున్నారు

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

---అంబేద్కర్ చూపిన దారిలోనే దేశ భవిష్యత్ నిర్మాణం.

---ఆశయాల అమలే నిజమైన ఘన నివాళి.

---జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాల కృషికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన చూపిన దారిలోనే ప్రజాస్వామ్య భవిష్యత్తు నిర్మాణమైనదని,మహోన్నత వ్యక్తుల ఆశయాలను అమలు చేయడమే,నిజమైన ఘన నివాళి అని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద ఉన్న డా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై సభాస్థలి సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల ఘటించి జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, రాజ్యాంగ నిర్మాణానికి చేసిన కృషి మరువలేనివని,అంబేద్కర్ ఘన కీర్తి ప్రపంచ నలుమూలల వ్యాప్తి చెందడంతో పాటు ప్రపంచానికే మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు. డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, సామాజిక న్యాయం కోసం చేసిన



అసాధారణ కృషి చిరస్మరణీయమైనవని, సమానత్వం, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం అనే రాజ్యాంగ విలువలను ప్రతి పౌరుడూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు.చదువు, సమీకరించు, పోరాడు అనే నినాదాలతో యువత ముందుకు రావాలని, జ్ఞానం లేని పోరాటం దిశ లేని ప్రయాణం వంటిదని అంబేద్కర్ విశ్వసించేవారని వారి బాటలోనే యువత జ్ఞానాన్ని సంపాదించుకోవాలని సూచించారు. అంబేద్కర్ ఆలోచనలు, ఆయన చూపిన మార్గం యువతకు శాశ్వత ఆదర్శంగా నిలుస్తున్నాయని, విద్య మాత్రమే సామాజిక మార్పు సాధ్యం చేస్తుందని,అన్ని వర్గాల ప్రజ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివి కొనియాడారు.

## అంబేద్కర్ ప్రస్తావన లేకుండా....
## బాబు ప్రసంగం ఉండదు..!!



రామగిరి ఏప్రిల్ 14 సీమ వార్త.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి ప్రస్తావన లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం ఎక్కడా ఉండదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ కేంద్రంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద అందమైన ముగ్గులు వేసి ఒక పండుగ వాతావరణం తలపించేలా చేసిన మహిళలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ముగ్గులతో అందర్నీ ఆకర్షించిన మహిళలకు చీరలు బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఈరోజు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్ని వర్గాల్లో సముచిత స్థానం దక్కుతోందంటే అది ఒక్క అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనేనన్నారు. ఒక పేద కుటుంబంలో పుట్టిన ఆయన దేశానికే దిక్సూచిగా మారారన్నారు. చంద్రబాబు రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుంచి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నారన్నారు. ముఖ్యమంత్రి అయిన రోజు నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు తగిన ప్రాధాన్యత కల్పించారన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో కూడా చాలామంది ఎస్సీ, ఎస్టీలకు సముచిత స్థానం కల్పించారన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే ఈ ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ సమావేశం జరిగినా.. అంబేద్కర్ గురించి మాట్లాడకుండా అది పూర్తి కాదన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారని విమర్శలు చేశారు. ఎంతోమంది ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరిగాయని హత్యలు జరిగినా ఏ రోజు గత ప్రభుత్వంలో పట్టించుకోలేదన్నారు. అందుకే ఆ ప్రభుత్వాన్ని 11 స్థానాలకు పరిమితం చేసి మరోసారి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు...

**ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన రూరల్ డిఎస్పి టి.శ్రీనివాసులు**

అనంతపురం డిఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన టి శ్రీనివాసులు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. రామగిరి మండలం వెంకటాపురంలోని ఆమె నివాసానికి డిఎస్పి వచ్చారు. డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులుకు ఎమ్మెల్యే సునీత శుభాకాంక్షలు తెలియజేశారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో పరిస్థితి గురించి ఇరువురు చర్చించుకున్నారు. ప్రస్తుతమున్న శాంతిభద్రతలతో పాటు గతంలో జరిగిన కొన్ని పరిణామాల గురించి చర్చించారు. నియోజకవర్గంలో ప్రశాంతంగా వాతావరణం ఉండాలని ఇందుకు తమవంతుగా సహకారం ఉంటుందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు.

## అడ్డంగా నరుకుతామన్న
## ఎమ్మెల్యే వ్యాఖ్యలపై శ్రీధర్ బాబు వివరణ

**హైదరాబాద్ :** రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెద్ద దుమారం రేపాయి. మంథనిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ కార్యకర్తలను ఎవరైనా బెదిరిస్తే "అడ్డంగా నరుకుతాం" అంటూ చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఈ వివాదంపై స్పందిస్తూ వివరణ ఇచ్చారు.రాజ్ ఠాకూర్ శాంతిని కోరుకునే వ్యక్తి అని, ప్రస్తుతం కాంగ్రెస్ కార్యకర్తలను చాలా మంది బెదిరిస్తుండటంతో వారికి ధైర్యం చెప్పే క్రమంలోనే ఆయన ఆవేశంగా మాట్లాడారని మంత్రి సమర్థించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా కార్యకర్తలు తమ బాధలు చెప్పుకున్నప్పుడు వారిలో భరోసా నింపేందుకు అలా స్పందించాల్సి వచ్చిందని తెలిపారు. శాంతికి విఘాతం కలిగించే ఆలోచనలు ఎవరు చేసినా తమ ప్రభుత్వం ఖండిస్తుందని, చట్టాన్ని అతిక్రమించే ఉద్దేశం ఎవరికీ లేదని మంత్రి స్పష్టం చేశారు.అడ్డంగా నరుకుతామన్న ఎమ్మెల్యే వ్యాఖ్యలపై శ్రీధర్ బాబు వివరణమంథనిలో జరిగిన ఒక సమావేశంలో రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. "మంథనిలో ప్రతిరోజూ శ్రీధర్ బాబు ఉండకపోవచ్చు. కానీ కార్యకర్తలను ఎవరైనా బెదిరిస్తే మేము 2 గంటల్లో ఇక్కడికి వస్తాం. ఎవరైనా అడ్డంగా మాట్లాడితే వారిని అడ్డంగా నరుకుతాం" అని వ్యాఖ్యానించారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి హింసాత్మక వ్యాఖ్యలు చేయడం సరికాదంటూ విపక్షాలు మండిపడుతున్నాయి.

## నేటి తరానికి స్ఫూర్తి దాయకం
## అంబేద్కర్ జీవితం

**మొగుళ్ళపల్లి :** మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ ఎం సురేష్ మాట్లాడుతూ దేశ ప్రజల జీవితాల్లో వెలుగు నింపి దేశ చరిత్రను తిరగరాసిన మహోన్నత వ్యక్తి సంఘసంస్కర్త అంటరాని తనం అస్పృశ్యత కుల వివక్ష నిర్మూలన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాట్ల విజయ– రవీందర్ చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ రఫీ, పిఎసిఎస్ చైర్మన్ మాజీ సంపెల్లి నరసింగరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు, భారతీయ జనతా పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మోరే రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, దళిత రత్న దబ్బేటి రమేష్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు మంద సాంబయ్య, హర్షం అశోక్, ఎంపీ ఓ చంద్ర బోస్, పంచాయతీ కార్యదర్శి నరేష్, మాజీ సర్పంచ్ ధర్మారావు, బండారి ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు బండారి రాజు, బండారి రామస్వామి బండారి విజయ్ కుమార్, బండారి రవీందర్,,మండల నాయకులు మండల అధికారులు అంబేద్కర్ యువజన సంఘం, గుడిమల్ల రమేష్, దొమ్మేటి రవి, హర్ష మహేష్, వార్డు నెంబర్, శనిగరపు శ్రీనివాస్ మాజీ వార్డు నెంబర్, బండారి శంకర్, బండారి కుమార్ ( ధోని) బండారి సదా రాజు, బండారి సదయ్య, బండారి, సామి సార్, శనిగరపు రవికుమార్, బండారి రమేష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అన్ని వర్గాల ప్రజలకు ఓటు హక్కు కల్పించిన మహోన్నత వ్యక్తి డా. అంబేద్కర్: ముండ్రిగి నాగరాజ్



**బళ్లారి, ఏప్రిల్ 14 సీమవార్త:**
నగర మున్సిపల్ ఉన్నత పాఠశాల మైదానంలో ఈరోజు నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని నగర ఎమ్మెల్యే భరత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లిడ్కర్ అధ్యక్షుడు ముండ్రిగి నాగరాజ్ మాట్లాడుతూ, దేశంలో కేవలం నాలుగు వర్గాల ప్రజలకు మాత్రమే ఓటు హక్కు ఉండేదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఓటు హక్కు లభించేలా చేసింది అంబేద్కరేనని ఆయన అన్నారు. ఈరోజు మనమందరం ఆర్థికంగా స్వతంత్రంగా ఉండటానికి కారణం అంబేద్కరేనని ఆయన అన్నారు. మేయర్ గడెప్ప మాట్లాడుతూ, ఈరోజు మనందరికీ ప్రజాస్వామ్య స్వేచ్ఛ ఉండటానికి కారణం అంబేద్కరేనని అన్నారు. డి.సి. నాగేంద్ర ప్రసాద్ రాజ్యాంగ పీఠికను చదివి వినిపించారు. ప్రొఫెసర్ చిన్నస్వామి సోసలే అంబేద్కర్ పై ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చారు. నేటికీ రాజ్యాంగం ఏమి చెబుతుందో మనకు తెలియదు. అందుకే మనం సమానత్వ సమాజాన్ని చూడలేకపోతున్నాం. ముందుగా మనమందరం రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవాలి. ఆ పనిని దళిత బృందం చేయాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పంచాయత్ సభ్యుడు ఎ. మనయ్య, పురపాలక సంస్థ సభ్యుడు ఎం. రాజేష్ సుబ్బరాయుడు, దళిత నాయకులు ఎన్.డి. వెంకమ్మ, నరసప్ప చలవాడి, హెచ్. సిద్దేష్, సి. సోమశేఖర్, గంగాధర్, మారెన్న, తిప్పేస్వామి, డా. పి.ఎస్. గధిలింగన గౌడ, రామునాయక, ఎరకులస్వామి, అరుణ్ కుమార్, డా. సుమన్ డి. పన్నేకర్, జెడ్పీ సీఈఓ మహమ్మద్ హారిస్ సుమేర్, ఏడీసీ మహమ్మద్ జుబేర్, పురపాలక సంస్థ కమిషనర్ పి.ఎస్. మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలకు సంబంధించిన చెక్కులు, సామగ్రిని పంపిణీ చేశారు. డి. కగ్గల్లు దొడ్డ బసవ గవాయి బృందం ప్రార్థనలు చేయగా, సాంఘిక సంక్షేమ అధికారి స్వాగతం పలికా

## అగాపే ఆశ్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.



**యాడికి ఏప్రిల్ (14) సీమ వార్త...**
యాడికి మండల కేంద్రంలో కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న ఆగాపే ఆశ్రమంలో నగరూరు గ్రామంలోని రామాంజనేయులు, శివ, హరీష్, విష్ణు, సూరి, వెంకటనారాయణ, రాజు, వరుణ్ ఎస్సీ కాలనీ వాస్తవ్యులు అందరూ కలిసి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా ఏర్పాటు చేశారు. ఆయన భారతీయ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘసంస్కర్తగా పనిచేశారని, సమాజంలో ఆయన ఆలోచన విధానం మార్పు తెచ్చేవిగా ఉంటాయని, ప్రజలకు సమాన హక్కులు కల్పించాలని ఎంతగానో కృషి చేశారు. అలాంటి వ్యక్తి జయంతిని ఘనంగా జరిపించడం మాకు ఆనందంగా ఉందన్నారు. అగాపే ఆశ్రమంలో కేక్ కట్ చేసి, అందరూ కలిసి వృద్ధులకు నిరాశరీలకు భోజనాలు వడ్డించారు. ఇందు నిమిత్తమై ఆశ్రమఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా ఎంతగానో సంతోషించి వారందరికీ అభినందనలు తెలిపారు.

## పుప్పాల గ్రామంలో కేతిరెడ్డి రామాదేవి

**యాడికి ఏప్రిల్ (14) సీమ వార్త..**



యాడికి మండలం పుప్పాల గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రసాద్ నిర్వహించిన విందు కార్యక్రమంలో పాల్గొన్న తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సతీమణి కేతిరెడ్డి రమాదేవి ప్రజలతో కలిసిమెలిసి, ఆత్మీయంగా మాట్లాడిన రమాదేవి ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వైసీపీ నాయకులు మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు

## గాజుల పద్మజా కు అరుదైన గౌరవం..!!

**అనంతపురం, ఏప్రిల్ 14( సీమవార్త):**
సీనియర్ మహిళా న్యాయవాది, ప్రముఖ సంఘసేవకురాలు, మానవతావాది గాజుల పద్మజ అనంతపురం బార్ కౌన్సిల్ అధ్యక్షురాలిగా ఎన్నిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ కళాకారులకు, న్యాయవాదులకు సేవ చేసే భాగ్యం శపద్మజ గారికి లభించడం వారి తండ్రి శ్రీ నారాయణస్వామి గారి ఆశీస్సుల ఫలితమే అని కొనియాడారు. భవిష్యత్తులో లాయర్ పద్మజ మరిన్ని పదవులు అలంకరించాలని జనసేన పార్టీ ఉమ్మడి అనంతపురము జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి.సి.వరుణ్ ఆకాంక్షించారు.కాగా జనసేన నగర అధ్యక్షులు శ్రీ పొదిలి బాబురావు, నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, శ్రీ కాయగూర లక్ష్మీపతి, ఏ ఎం సి.డైరెక్టర్ల శ్రీ అవుకు విజయకుమార్, శ్రీ ముప్పూరి కృష్ణ, జిల్లా కార్యదర్శి శ్రీ సంజీవరాయుడు మరియు పార్టీ శ్రేణులతో కలిసి లాయర్ శ్రీమతి పద్మజ స్వగృహంలో బార్ కౌన్సిల్ అధ్యక్షురాలుగా ఎన్నికైనందుకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘన సత్కారం జరిగింది.

# విద్యార్థులకు...2098 సత్యన్న సైకిళ్ల

**....విద్యార్థుల కలలకు చక్రాలు -- సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో మహా కార్యక్రమం**

**.....- సంకల్పం ఉంటేనే ఏదైనా సాధ్యం...- ప్రతి ఇంట్లో చదువు వెలుగు నింపాలి -- అదే మా లక్ష్యం**

**-....చదువులో ముందుండండి... మీ వెంటే మేముంటాం,**

**...- చదువు, శ్రమ, పట్టుదల ఉంటే మీ విజయాన్ని ఎవరూ ఆపలేరు -- మంత్రి సత్యకుమార్ యాదవ్**






**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 14 సీమవార్త :--**
ధర్మవరం నియోజకవర్గంలో విద్యార్థుల అభ్యాసాన్ని ప్రోత్సహిస్తూ, వారి భవిష్యత్‌కు బలమైన పునాది వేయాలనే దృఢ సంకల్పంతో సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ధర్మవరం మార్కెట్ యార్డ్‌లో రెండో విడత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ స్వయంగా పాల్గొని విద్యార్థులతో ఆత్మీయంగా మమేకమై, వారి చేతుల మీదుగా సైకిళ్లను అందజేశారు. నియోజకవర్గంలోని మొత్తం 35 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు 2098 సైకిళ్లను అందించే కార్యక్రమాన్ని సంస్కృతి సేవా సమితి చేపట్టింది. ఇందులో భాగంగా మొదటి విడతలో ధర్మవరం పట్టణ పరిధిలోని 11 ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న 1098 మంది విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయగా, రెండో విడతలో ధర్మవరం రూరల్, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల పరిధిలోని 24 ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న 1000 మంది విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు.
ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ గారు చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి విద్యార్థి బాధ్యత అని సూచించారు. విద్య ద్వారానే వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. తాను కూడా పేద కుటుంబం నుంచి వచ్చి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే చదివిన విషయాన్ని గుర్తుచేసుకుంటూ, ఆర్థిక ఇబ్బందులు విద్యార్థుల అభ్యాసానికి అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు కాలేజీలకు సులభంగా వెళ్లేందుకు సైకిల్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు వినోదం, మొబైల్ వినియోగం వంటి వాటికి పరిమితి విధించి, చదువుపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. ఈ వయస్సులో చదువు ప్రధాన బాధ్యతగా తీసుకుని కృషి చేస్తేనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు విద్యలో ముందంజలో ఉండడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, మహిళలు కుటుంబం మాత్రమే కాక సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు.
సంస్కృతి సేవా సమితి ద్వారా విద్యార్థుల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయడం, పేద విద్యార్థులకు పరీక్ష ఫీజులు చెల్లించడం వంటి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అదేవిధంగా సివిల్స్ పరీక్షలకు ఉచిత కోచింగ్ అందిస్తూ, ధర్మవరం నుంచి ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నతాధికారులను తయారు చేయాలనే లక్ష్యంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు.
ఇక బ్యాంకింగ్, రైల్వే వంటి పోటీ పరీక్షలకు కూడా ఉచిత కోచింగ్ అందిస్తున్నామని, విద్య ద్వారా కుటుంబం మాత్రమే కాక సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా విద్యార్థులు రాణించాలనే ఉద్దేశంతో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు, సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కుల, వర్గ విభేదాలకు దూరంగా సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, సంస్కృతి సేవా సమితి సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో సంస్కృతి సేవా సమితి కార్యదర్శి ఒంటెర్ శ్రీనివాస్ రెడ్డి, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులు, నాలుగు మండలాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్షత కోసం అలుపెరుగని యోధుడు అంబేడ్కర్.

**:-ఎంపీ పార్థసారథి.**

**:-బీసీవీ అధ్యక్షులు శివరామకృష్ణ.**

**:-బీసీవీ ఆధ్వర్యములో జై భీమ్ ర్యాలీ.**




**పెనుకొండ ఏఫ్రిల్.14 సీమవార్త.**
కుల వివక్షత కోసం అలుపెరుగని యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు బి.కె పార్థసారథి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, హై కోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుకొండ వై జంక్షన్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు జై భీమ్ ర్యాలీ నిర్వహించారు.బహుజన జెండాలు చేతపట్టుకొని జై భీమ్ జై భీమ్ అని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెనుకొండ జూనియర్ కళాశాల మైదానంలో అంబేద్కర్ జయంతి సభను ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమములో బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మరియు హై కోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ,హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి మాట్లాడుతూ అంబేద్కర్ బహుజనులను వెలుగులోకి తెచ్చిన గొప్ప వ్యక్తి అన్నారు. అంటరానితనం, కుల వివక్షత కోసం పోరాడినయోధుడన్నారు. రాజనీతజ్ఞుడని ,భారతరత్న, బిరుదాంకితుడని పేర్కొన్నారు.అంబేద్కర్ 1891ఏఫ్రిల్ 14న జన్మించాడాని ఇతనిని తండ్రి చాలా క్రమశిక్షణతో పెంచాడన్నారు. బాల్యంలోనే అంతరాన్ని తన సమస్యను అస్పృశ్యతను ఎదుర్కొన్నాడన్నారు. చిన్నతనం నుంచే పట్టుదలతో పై చదువులకు వెళ్లాలని ఇష్టపడి చదివాడని తెలిపారు. తన చిన్నతనంలోనే అస్పృశ్యుడని అంత గొప్ప పేరు సంపాదించుకోవడం ఆనాటి పెత్తందారి వర్గాలకు ఆశ్చర్యం కలిగిందని తెలియజేశారు. ఇతనిని స్ఫూర్తిగా తీసుకొని కుల మత వర్గాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, సుదర్శన్ రాజ్ ఏపీ యం ఐ పి ప్రాజెక్ట్ డైరెక్ట్ సుదర్శన్ ,డిప్యూటీ అకౌంట్ ఆఫ్ సేల్స్ టాక్స్ బి.యన్.సుబ్బన్న, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరి గంగాధర్,బహుజన చైతన్య వేదిక ఉపాధ్యక్షులు రంగేపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి పెనుకొండ రవికుమార్, రాయలసీమ ఉపాధ్యక్షులు చల్లపల్లి ఈశ్వర్,రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనంద్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగార్జున,రాష్ట్ర గౌరవ సలహాదారులు రొద్దశీ బాబు, యంగ్ ఇండియా వెంకటేశులు,కర్ణాటక రూరల్ బ్యాంక్ రిటైర్డ్ ఉద్యోగి బాబు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు రామాంజినప్ప,రంగేపల్లి కదిరప్ప,రామదాసు, నరేష్,సురేష్ తదితర బహుజనులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ వేడుకలు ఆదరహో..!!






-మొదటిపేజీ తరువాయి
మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ధర్మవరం పట్టణంలో విద్యార్థులు, ప్రభుత్వ అధికారులతో కలసి అంబేద్కర్ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థుల అభ్యాసాన్ని ప్రోత్సహిస్తూ, వారి భవిష్యత్‌కు బలమైన పునాది వేయాలనే దృఢ సంకల్పంతో కొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో ధర్మవరం మార్కెట్ యార్డ్‌లో రెండో విడత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో భాగంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా సైకిళ్లను విద్యార్థులకు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న 1098 మంది విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయగా, రెండో విడతలో ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న 1000 మంది విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించడం ప్రతి భారతీయుడు బాధ్యత అని గుర్తుచేశారు. అంబేద్కర్ చూపిన సమసమాజం, సేవాభావం లాంటి మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి విద్యార్థి బాధ్యత అని తెలిపారు. అదేవిధంగా సివిల్స్ పరీక్షలకు ఉచిత కోచింగ్ అందిస్తూ, ధర్మవరం నుంచి ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నతాధికారులను తయారు చేయాలనే లక్ష్యంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు.అంతేగాక బ్యాంకింగ్ లాంటి ఉద్యోగ రంగాలలో పోటీ పరీక్షలకు నిరుద్యోగులకు ఉచిత శిక్షణ కార్యక్రమాలు చేపట్టి వారిని ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి సేవా సమితి కార్యదర్శి ఒంటెర్ శ్రీనివాస్ రెడ్డి, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జానకి రామయ్య ఫంక్షన్ హాల్ లో ...:-**
జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో జానకి రామయ్య ఫంక్షన్ హాల్ నందు భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భారద్వాజ్ అధికారులు పాల్గొన్నారు. విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. 2024-25
విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లలో ప్రతిభ కనబరిచిన సాంఘిక సంక్షేమ వసతి గృహ గురుకుల విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు.జిల్లాలోని ఎస్సీ ఆవాస ప్రాంతాలలో స్మశాన వాటికల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా వెంగళమ్మ చెరువు గ్రామానికి సంబంధించిన పొజిషన్ సర్టిఫికెట్‌ను ఎంపిడిఓకు అందజేశారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ,పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతి ,జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి కే. మోహన రామ్,డిఆర్‌డిఎ .ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసయ్య,వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు, ఆయా కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**జిల్లా పోలీస్ కార్యాలయంలో :-**
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135, జయంతి వేడుకలను.జిల్లా పోలీస్ అధికారి కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ. ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ అంకిత సురాన ,ఐపీఎస్ . ముఖ్య అతిథిలుగా హాజరై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు డాక్టర్ అంబేద్కర్ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజంలో న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం విలువలను పెంపొందించేందుకు కృషి చేయాలని ఎస్పీ. పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అంకిత సురాన ఐపీఎస్ , ఏ ఆర్.డీఎస్పీ శ్రీనివాసులు,ఆర్.ఐ. వలి.మహేష్ రవికుమార్ , ఆర్ ఎస్ ఐ. ప్రదీప్ సింగ్, ప్రసాద్, ఏ ఆర్ ఏ ఆర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రామాంజనేయులు
- ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





ఓబులదేవరచెరువు (ఏప్రిల్15)సీమవార్త: దళితులు, నిరుపేదల ఆశావాది రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను సాధించే విధంగా అందరం కృషి చేద్దామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రామాంజనేయులు పిలుపునిచ్చారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ.... దేశంలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే గొప్ప వ్యక్తిగా పేరుగాంచిన డాక్టర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని పాఠశాలలు, కార్యాలయాలలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే స్థానిక వశిష్ట పాఠశాల,రెయిన్బో, మస్తాన్ ఇంగ్లీష్ మీడియం,స్థానిక ప్రభుత్వ పాఠశాల, తహసిల్దార్ కార్యాలయం,మండల పరిషత్ కార్యాలయం, తోపాటు సచివాలయం తదితర ప్రభుత్వ కార్యాలయాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి దేశానికి ఆయన చేసిన సేవలు రాజ్యాంగం పట్ల ఆయనకు ఉన్న అంకితభావం పట్ల అభివర్ణించారు.
మండల వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.స్థానిక వశిష్ట ఇంగ్లీష్ మీడియం పాఠశాల తో పాటు పలు ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు రామాంజనేయులు, నాయకులు ఎర్ర దొడ్డెప్ప, నరసింహులు, జి. ఆంజనేయులు,పలక గంగన్న బంజారా నాయకులు రమణ, సుధాకర,బాబు తో పాటు రత్న బాయ్ తో పాటు స్థానికులు పురవీధుల్లో అంబేద్కర్ చిత్రపటంతో ర్యాలీ జరిపి సంబరాలు చేసుకున్నారు. ఆయా కార్యక్రమంలో స్థానిక అధికారులు,పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం -- మంత్రి సత్యకుమార్ యాదవ్

- అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రి సత్యకుమార్ యాదవ్





ధర్మవరం రూరల్ ఏప్రిల్ 14 సీమవార్త :-- ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు జీవితాంతం సామాజిక న్యాయం, సమానత్వం, మానవ హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహానుభావుడని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే దృఢ సంకల్పంతో ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. అంబేద్కర్ గారి ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి సమాన హక్కులు అందరికీ చేరేలా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. రాజ్యాంగ విలువలను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలన్నారు. అలాగే, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే విలువలు సమాజంలో బలపడినప్పుడే దేశం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. అంబేద్కర్ గారి ఆలోచనలు, సిద్ధాంతాలు ప్రతి తరానికి స్ఫూర్తినిచ్చేలా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ లో... కందికుంట





తనకల్లు, ఏప్రిల్ 14 సీమ వార్త న్యూస్... దకదిరి నియోజకవర్గం తనకల్లు మండలం ఈతోడు గ్రామ ప్రజల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రత్నా డా బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి డా బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు డాక్టర్ అంబేద్కర్ సేవలను యువత స్ఫూర్తి గా తీసుకొని ఆయన అడుగు జాడలలో నడవలన్నారు.ఆయన పేద, బడుగు వర్గాల ఆశా జ్యోతి అని అన్నారు. ఈనాడు బడుగు, బలహీన వర్గాలు వారు ఆర్థికంగా ఏదిగార0టే అది అంబేద్కర్ గారి కృషి ఫలితం అని అన్నారు. ఆయన స్ఫూర్తి, పట్టుదల, కార్య దీక్ష ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలన్నారు డాక్టర్ అంబేద్కర్ సేవలను ఆయన కొనియాడారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తోట్లి రెడ్డిశేఖర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ బీగం శంకర్ నాయుడు, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బాగేపల్లి చలపతి, మండల యూత్ ప్రెసిడెంట్ కావాడిప్రవీణ్ కుమార్, మహిళా మండల అధ్యక్షురాలు తోట సరోజమ్మ, మహబూబ్ బాషా, ( తండేల్ ) సూపర్ కే రఘు, వేణుగోపాల్, గంగాధర్,ఈతోడు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో అవార్డు అందుకున్న సంతోష్.

- జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సంతోష్.

అమడగూరు,ఏప్రిల్,14:- సీమ వార్త





సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ చేతుల మీదుగా అమడగూరు మండలానికి చెందిన మహేష్--మంజుల దంపతుల కుమారుడు కె.సంతోష్ అవార్డు మరియు ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు.విద్యా,ప్రతిభా రంగాల్లో అతను సాధించిన విశేష ప్రతిభకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సంతోష్‌ను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,ఆర్డీఓ సువర్ణ,అమడగూరు హాస్టల్ వార్డెన్‌లు కృష్ణ నాయక్,రవీంద్రనాథ్ రెడ్డి,తదితరులు సంతోష్‌ను అభినందించారు.కుటుంబ సభ్యులు,ఉపాధ్యాయులు,హాస్టల్ సిబ్బంది మహేష్,గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి.

- వైయస్సార్సీపి రాష్ట్ర మున్సిపల్ వింగ్ ప్రధాన కార్యదర్శి చందమూరి నారాయణరెడ్డి.

ధర్మవరం ఏప్రియల్ 14, సీమ వార్త ;



భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు భారత పౌరులందరూ పాటుపడాలని వైఎస్ఆర్సిపి మున్సిపల్ వింగ్ ప్రధాన కార్యదర్శి చందమూరి నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద గల విగ్రహానికి చందమూరి నారాయణరెడ్డి తో పాటు వైయస్సార్సీపి నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ వైస్ చైర్మన్ మాసపల్లి సాయికుమార్, మాజీ చైర్మన్ లు కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సామాజిక సంస్కర్త, విద్యావేత్త, ఆర్థిక నిపుణుడు, న్యాయ కోవిదుడు, రాజ నీతిజ్ఞుడు, రాజ్యాంగ ప్రదాత, ప్రగాఢ దేశభక్తుడు అంబేద్కర్ అని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికై అందరూ ఐక్యంగా ఉన్నప్పుడు ప్రతి సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. అనంతరం వైయస్సార్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను వారు వివరించారు. అంబేద్కర్ కలలను నిజం చేయాలని తెలిపారు. అసమానతలు లేని సమాజాన్ని సాధించుకుంటేనే సామాజిక న్యాయం సాధించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రశీ శ్రీనివాసరెడ్డి, గజ్జల శివ, పురుషోత్తం రెడ్డి, దేవరకొండ రమేష్ ,చౌదయ్య ,బొమ్మన, సుభాన్ భాష, మేడాపురం వెంకటేష్, చాంద్బాషా తో పాటు అధిక సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పయ్య స్వామికి ఘనంగా సన్మానం



మడకశిర ఏప్రిల్ 14 సీమ వార్త

అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా నూతనంగా నియమించబడిన హెచ్ రామాంజనేయులు మంగళవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లను ఘనంగా సన్మానించారు. మారుమూల ప్రాంతమైన నియోజకవర్గంలోని గుడిబండ మండలం జంబలబండ గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణ కులానికి చెందిన నన్ను అన్నవరం దేవాలయం కమిటీ మెంబర్గా నియమించడానికి కృషిచేసిన మడకశిర శాసనసభ్యులు టిటిడి పాలక మండలి సభ్యులు ఎం యస్ రాజు ని , మాజీ శాసన మండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ని ఘనంగా సన్మానించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారిని కలిసి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుంచితి ఒక్కరిగా రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, కన్వీనర్లు నాగరాజు, నాగరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, సింగల్ విండో అధ్యక్షులు నరేష్ కన్నా, బూదిపల్లి జయరాం, రవి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ సమక్షంలో టిడిపిలో చేరిన వైకాపా నాయకులు



అమరాపురం ఏప్రిల్ 14 సీమవార్త

మండల పరిధిలోని కే. గొల్లహట్టి, రంగాపురం గ్రామాలకు చెందిన వైకాపా నాయకులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో మంగళవారం చేరారు. వైకాపా నుండి సీనియర్ నాయకులు మాజీ డీలర్ ముద్దన్న, తిమ్మన్న, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ వీరభద్రప్ప, పాలన్న, ముద్దిరప్ప, ఉమేష్, హర్షవర్ధన్, రంగాపురం రామచంద్రప్ప తదితరులకు టిడిపి కండువా వేసి పార్టీలోకి మాజీ ఎమ్మెల్సీ ఆహ్వానించారు. టిడిపి రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని చూసి వైకాపాను విడి టిడిపిలో చేరినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ,టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మండల క్లస్టర్ కన్వీనర్ నవీన్, మాజీ సర్పంచ్ విశ్వేశ్వర, పీఎం చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ ధనుంజయ, టీచర్ గోవిందప్ప, పంచాయతీ కన్వీనర్ చిక్కన్న, డీలర్ రమేష్, లింగరాజు, అశ్వత్ ,విజయ్ ,వీరమద్దన్న తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

టి సుండుపల్లె ఏప్రిల్ 14 సీమ వార్త



డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి అని అన్నారు.అలాగే జగజ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే సేవలను గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ఎంఆర్పీఎస్, మాలమహానాడు ప్రతినిధులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## నేత్రదానం తో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపిన నేత్ర దాత.

- ధర్మవరం సంజయ్ నగర్ వీధి కి చెందిన కీ,శే బెళ్ళాల కమలమ్మ.

ధర్మవరం ఏప్రియల్ 14, సీమ వార్త :



ధర్మవరం పట్టణం సంజయ్ నగర్ కు చెందిన బెల్లాల కమలమ్మ వృద్ధాప్యం తో 13/4/2026 రాత్రి మరణించగా విషయం తెలుసుకున్న విశ్వదీప సేవా సంఘం సభ్యులు వారి కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించి అనంతపురం రెడ్ క్రాస్ డివై కుల్లాయప్ప కంటి రెట్రావైల్ సెంటర్ ఆధ్వర్యంలో టెక్నీషన్ జి. రాఘవేంద్ర కంటి కార్నియా సేకరించడం జరిగింది . నేత్రదానానికి సహకరించిన దాత కుమార్తెలు గోవిందమ్మ, లలితమ్మ ఇంద్ర అనురాధ అల్లుడు గంగాధర, శ్రీనివాసులు, నాగేంద్ర కు సేవా సంఘం వారు కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఫౌండర్ కోళ్ళమొరం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షులు గాజుల సురేష్ ఉపాధ్యక్షులు టి చంద్రశేఖర్ రెడ్డి . జూజారు రఘు సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి క్లినిక్ లపై అధికారులు తనిఖీలు

-తహసిల్దార్ లక్ష్మీనరసింహం



అమరాపురం ఏప్రిల్ 14సీమవార్త

మండల కేంద్రంలో ఆర్.ఎం.పి క్లినిక్ లపై మానాటీరింగ్ విజిలెన్స్ టీం ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు తహసిల్దారు లక్ష్మీనరసింహం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక మెడికల్ ఆఫీసర్ భార్గవ్, తహసిల్దార్ లక్ష్మీనరసింహం, ఏ ఎస్ ఐ రమణ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా కొన్ని ఆర్ఎంపీ క్లినిక్ లో ఎలాంటి అనుమతులు లేకుండా రికార్డులు లేని కారణంగా రెండు క్లినిక్లను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు.అంతేకాకుండా నిబంధనలను అతిక్రమించి వచ్చే రోగులకు ట్రీట్మెంట్ ఇవ్వడం, మందులు ఇవ్వడం, ఇంజక్షన్ వేయడం, సెలూన్ బాటిల్ వేయడం నేరమని ఆర్ఎంపీ డాక్టర్లు దీనిపై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రథమ చికిత్స మాత్రమే ఆర్ఎంపీ డాక్టర్లు చేసి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రులకు రిఫర్ చేయాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ జూనియర్ అసిస్టెంట్ త్రిలోక్, కానిస్టేబుల్ దాదాపీర్, వీఆర్ఏ సిద్దేష్ ,ఆర్ఎంపీ డాక్టర్స్ మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా మండల కేంద్రంలో ఉన్న ఆర్ఎంపి క్లినిక్ లు అధికారులు తనిఖీకి వచ్చిన తక్షణం మూతపడడం అమరాపురం తెలిసింది. అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

## ధర్మవరం లో ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు.



ధర్మవరం ఏప్రియల్ 14, సీమ వార్త ;

ధర్మవరం పట్టణంలోని సంజయ్ నగర్ లో గల అగ్నిమాపక కేంద్ర కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలు అగ్నిమాపక జిల్లా అధికారి, స్థానిక ధర్మవరం ఫైర్ ఆఫీసర్ నరసింహులు ఆదేశాల మేరకు ఘనంగా ప్రారంభమయ్యాయి.తొలుత అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను కూడా కమిషనర్ తో పాటు సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు. తదుపరి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ, వేసవికాలంలో అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలని, ఎక్కడైనా ప్రమాదం జరిగితే ఫైర్ ఆఫీసుకు సమాచారాన్ని వెంటనే అందిస్తే తగిన న్యాయం, రక్షణ కలుగుతుందన్నారు. అగ్నిమాపక సేవలు గూర్చి వివరించారు. తదుపరి వారోత్సవాల యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రజలకు కూడా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ ఏడు రోజులు పాటు పట్టణంలోని పలుచోట్ల వారోత్సవాల యొక్క అవగాహన సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. అగ్ని ప్రమాదాలపై కూడా అవగాహన సదస్సును నిర్వహిస్తూ నివారణ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కార్యాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్పి కుంటలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు........

నంబులపూలకుంట: ఏప్రిల్ 14 (సీమవార్త):



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 136వ జయంతి వేడుకలను కూటమి నాయకులు మంగళవారం నంబులపూలకుంట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలువేసి కొబ్బరికాయలు కొట్టి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మండల తెదెపా కన్వీనర్ శ్రీరాములనాయుడు, మాజీ జెడ్పిటిసి కెపి అంజనప్ప నాయుడు తెదేపా నాయకుడు నరసింహులు వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన కులాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చొరవతో చేపట్టిన ఆశయాలనుమరవలేనిమన్నారు. అలాంటి వ్యక్తిని బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు గుర్తుపెట్టుకోవాలని పలు విషయాలను మాట్లాడారు. కార్యక్రమంలో కూటమి నాయకులు దండే రవిశంకర్, వంకమద్ది రవీంద్ర, దండోరా రెడ్డప్ప, వీరితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.ద

## తహసిల్దార్ కార్యాలయం వద్ద అంబేద్కర్ జయంతి వేడుకలు

అమరాపురం ఏప్రిల్ 14 సీమవార్త



మండల కేంద్రంలో అంబేద్కర్ 136వ జయంతి వేడుకలు స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ లక్ష్మీనరసింహం, ఆర్ ఐ విన్సెంట్ ఫాల్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు . అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా అంబేద్కర్ స్మృతి వనం నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఇందులో అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని వారు నినాదాలు చేశారు. అనంతరం స్వీట్లు పంచి అంబేద్కర్ జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అమరాపురం స్మృతి వనం అధ్యక్షుడు శివకుమార్, ఉపాధ్యక్షుడు జయకుమార్ ,గౌరవాధ్యక్షుడు ఏ నారాయణ, జెడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి, రిటైర్డ్ తహసిల్దార్ రంగప్ప, చెన్నప్ప , కుమార్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్షలు మరియు శస్త్రచికిత్సల శిబిరం సందర్శించిన మంత్రి.

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.
- సేవ చేసే అవకాశమే నాకు పెద్ద పదవి.
- కులం, మతం, పార్టీ తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ సేవ సేవ చేయడం నా కర్తవ్యం.
- కోట్ల విలువైన చికిత్సలను కూడా ఉచితంగా అందిస్తాం.
- 727 మందికి పరీక్షలు -- 135 మందికి విజయవంతమైన శస్త్రచికిత్సలు.
- అంగవైకల్యంతో బాధపడుతున్న వారికి కూడా ఉచిత సహాయం అందిస్తాం.
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్.



ధర్మవరం ఏప్రియల్ 14, సీమ వార్త :

ధర్మవరం మండలంలోని పోతుకుంట ఏరియా ఆసుపత్రి వద్ద సంస్కృతి సేవా సమితి సహకారంతో, అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన శంకర నేత్రాలయ (యు ఎస్ ఏ) ఆధ్వర్యంలో మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షలు మరియు శస్త్రచికిత్సల శిబిరం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ శిబిరంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఏప్రిల్ 8న ప్రారంభమైన ఈ ఉచిత నేత్ర చికిత్స శిబిరం ఇప్పటివరకు వందలాది మంది పేద ప్రజలకు ఆశాకిరణంగా నిలిచిందని తెలిపారు. శిబిరం ద్వారా ఇప్పటివరకు 727 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో 135 మంది క్యాటరాక్ట్ బాధితులకు విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించామని వెల్లడించారు. శస్త్రచికిత్సలు పూర్తయ్యాక రోగుల ముఖాల్లో కనిపిస్తున్న ఆనందం తనకు అపార సంతృప్తిని కలిగించిందన్నారు. ఈ మహత్తర సేవా కార్యక్రమానికి ప్రధాన కారకులైన డాక్టర్ భాను ప్రకాష్ రెడ్డి కి, అలాగే శంకర నేత్రాలయ వైద్య బృందానికి మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అత్యాధునిక సాంకేతికతతో, ఎటువంటి నొప్పి లేకుండా శస్త్రచికిత్సలు నిర్వహించడం గొప్ప విషయం అని ప్రశంసించారు. ఇంకా రెటీనా, కార్నియా గ్రాఫ్టింగ్, గ్లూకోమా వంటి క్లిష్ట సమస్యలతో బాధపడుతున్న సుమారు 112 మంది రోగులను చెన్నైకు తరలించి, ఒక్కో శస్త్రచికిత్సకు సుమారు 75,000 ఖర్చయ్యే చికిత్సలను పూర్తిగా ఉచితంగా చేయించి తిరిగి వారి గ్రామాలకు చేర్చే బాధ్యతను తాము స్వీకరిస్తామని మంత్రి ప్రకటించారు. తాను ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ, ఇంత పెద్ద ఎత్తున ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించడం ప్రభుత్వానికి మాత్రమే సాధ్యం కాదని, సేవా సంస్థలు, దాతల సహకారంతోనే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. ముఖ్యంగా అమెరికాలోని దాతలు అందిస్తున్న సహకారం వల్ల కోట్ల రూపాయల విలువైన సేవలు ఉచితంగా అందుతున్నాయని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ధర్మవరం ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే తన లక్ష్యమని, కులం, మతం, పార్టీ అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరిని కుటుంబ సభ్యులుగా భావించి సేవలు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. అలాగే, అంగవైకల్యంతో బాధపడుతున్న వారికి ఈ నెల 25వ తేదీ నుంచి ప్రత్యేక శిబిరం నిర్వహించి, కృత్రిమ అవయవాలను ఉచితంగా అందించే కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నట్లు తెలిపారు. అటువంటి అవసరం ఉన్నవారిని ఈ శిబిరానికి తీసుకురావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి సేవా సమితి ప్రతినిధులు, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి, ఇన్చార్జ్ ఎం.ఈ.ఎస్.యు భాను ప్రకాష్ రెడ్డి, శంకర నేత్రాలయ ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు, ఎన్డీఏ కూటమి నాయకులు, వైద్యులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్.... ఎస్టియు....

నంబులపూలకుంట, కదిరి: ఏప్రిల్ 14 (సీమవార్త)

:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పునరంకితమౌదామని జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామంజులు యాదవ్ పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ కూడలి నందు అంబేద్కర్ విగ్రహానికి సంబంధించి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు బలహీనవర్గాల శ్రేయస్సు, దేశ అభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారు. సమాజంలో అంటరానితనం నిర్మూలన, వివక్షపై అలుపెరుగని పోరాటం చేశారన్నారు. భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు .భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశానికి వారు అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు.

అట్టడుగు వర్గాల అభ్యున్నతి, సాధికారత, సమ సమాజ స్థాపన కోసం అహర్నిశలు శ్రమించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కంకణబద్ధులు కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు జవహర్, రామ్మోహన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు లక్ష్మీ ప్రసాద్, జాఫర్ హుస్సేన్,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి రవీ నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు రామాంజినేయులు, ఆంజనేయులు, వీర మహేశ్వర, చీ.ఎ.చీ. ప్రసాద్, జిల్లా మైనార్టీ కన్వీనర్ ఖలీల్ అహ్మద్, మండల నాయకులు శంకర్ నాయక్, శ్రీనివాసులు, జగదీష్, రమేష్ కుమార్, షమిఉల్లా, రమేష్ నాయక్, కుళ్ళాయి నాయక్, నాగేంద్ర, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# దేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.

- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి.

ధర్మవరం ఏప్రియల్ 14, సీమ వార్త;



భారత దేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు, జనసేన నాయకులతో కలిసి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే కుల మతాలకు అతీతంగా ఎంతోమంది అత్యున్నత పదవులు అధిరోహించారని, అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అనిర్వచనమని వారు తెలిపారు. అదేవిధంగా... అంబేద్కర్ రాజ్యాంగం లేని భారతదేశాన్ని ఎప్పటికీ ఊహించలేమని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు.అంబేద్కర్ లేని భారతదేశాన్ని ఎప్పటికీ ఊహించలేమని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ హైదరాబాదులోని తన నివాసంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించుకుని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం తర్వాత దేశంలో అనేక అసమానతలు ఉండేవని అవి మన దేశ ప్రగతికి ఆటంకంగా మారాయని తెలిపారు. అలాంటి సమయంలో దేశాన్ని ఎలా నడిపించాలో మార్గం చూపించాలన్న బాధ్యత అంబేద్కర్ పై పెట్టారని తెలిపారు. ధర్మవరం పట్టణంలో... టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలోని టిడిపి నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఈ దేశానికి చేసిన సేవలు అనిర్వచనియమని, వారి అడుగుజాడల్లో అందరూ ముందడుగు వేయాలని తెలిపారు. వారి ఆశయ సాధనాలకు అందరూ కట్టుబడి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం

గుంతకల్ ఏప్రిల్ 14 సీమా వార్త

గుంతకల్ భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతిఎసందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం వారి సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ముందుగా ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు అనంతరం గుంతకల్లు పట్టణం మున్సిపల్ ఆఫీసు దగ్గర ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా ఆయనకు నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం ఇప్పిస్తానని తెలియజేశారు అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిన్నతనం నుండే ఎంతో కష్టపడి చదివి భారత రాజ్యాంగం రచించే స్థాయికి ఎదగడం చాలా గర్వకారణం అని ఆయన చిన్నతనంలో పడిన కష్టాలను చూసి బడుగు బలహీన వర్గాలు ఎవరు ఇబ్బంది పడకూడదు అగ్రవర్ణాల చేతిలో నలిగిపోకూడదు అనే ఉద్దేశంతో భారత రాజ్యాంగాన్ని రచించి అందరికీ సమాన హక్కులు కల్పించి భారతదేశానికి గర్వకారణంగా నిలిచారని అలాంటి మహనీయుని స్మరించుకోవడం నిజంగా మన అదృష్టంగా భావిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు.అదే కాకుండా దేశంలోనే మొట్టమొదటి న్యాయశాఖ మంత్రివర్యులుగా మరియు దళితులు, కార్మికుల కు హక్కులకై పోరాడిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో, బిజెపి పార్టీ మాజీ ఎమ్మెల్యే పార్థసారథి,టిడిపి లీగల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి హిమ బిందు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగుమ్మనూరు వెంకటేశులు,పూలరమణ,తలారి మస్తానప్ప,గుంతకల్ పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు జింకల జగన్నాథ్, దశరథ రామ్, ఓ చంద్రన్న, మహదేవ్, మల్లేష్, కేఎల్ సీనా,మాజీ కౌన్సిలర్ విద్యారాణ్ణి, మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు.

- అంబేద్కర్ పేరుతో రాజకీయాలు- అమలులో మాత్రం శూన్యం.
- పూలమాలలు వేసే పార్టీలకు గట్టి హెచ్చరిక -- రాజ్యాంగాన్ని గౌరవించండి.
- ధర్మవరం నియోజకవర్గ బిఎస్పీ నాయకులు.

ధర్మవరం ఏప్రియల్ 14, సీమ వార్త:

భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి . ర్ . అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈరోజు బహుజన సమాజ్ పార్టీ 42వ వార్షికోత్సవం కూడా కావడం విశేషమని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు, ఆయన రచించిన భారత రాజ్యాంగం సిద్ధాంతాలను మేనిఫెస్టోగా తీసుకుని నడుస్తున్న ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని పేర్కొన్నారు.డాక్టర్ అంబేద్కర్ అడుగుజాడల్లో కాన్షిరాం రామ్ , బెహెన్జీ మాయవాతి నడుస్తున్నారని తెలిపారు. రాబోయే కాలంలో ధర్మవరంలో బహుజన్ సమాజ్ పార్టీ మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.అంబేద్కర్ మహిళలకు ఓటు హక్కు, విద్య హక్కు కల్పించారని, ఆయన కేవలం ఒక కులం లేదా మతానికి చెందిన నాయకుడు కాకుండా సమస్త భారత ప్రజల కోసం భారత రాజ్యాంగాన్ని రచించిన మహానుభావుడని కొనియాడారు. కనీస వేతనాలు, పని గంటలు వంటి సామాన్యుల హక్కుల కోసం పోరాటం చేసిన యోధుడని అభివర్ణించారు.ఈ సందర్భంగా ఆయన తీవ్రంగా విమర్శిస్తూ, అంబేద్కర్ జయంతి వచ్చినప్పుడు అన్ని రాజకీయ పార్టీలు వచ్చి పూలమాలలు వేసి వెళ్లిపోతాయని, కానీ ఆయన రచించిన రాజ్యాంగాన్ని మాత్రం లెక్కచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు .
అదేవిధంగా ధర్మవరం పట్టణంలో అంబేద్కర్ భవనం నిర్మాణం కోసం ఎన్నో సంవత్సరాలుగా పోరాటాలు జరుగుతున్నప్పటికీ, ఏ ఒక్క ఎమ్మెల్యే గాని, రాజకీయ పార్టీ గాని సహకరించకపోవడం చాలా దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాబోయే కాలంలో అంబేద్కర్ భవనం నిర్మాణం కోసం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని




హెచ్చరించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ కార్యదర్శి సాకే హరి, బత్తలపల్లి మండల అధ్యక్షులు నవీన్ కుమార్, బీఎస్పీ నాయకులు సాకే విజయ్ కుమార్, వీఎస్పీ విద్యార్థి సంఘం నాయకుడు మంజుల నరేంద్ర, మారుతి, గంగాధర్ పెద్దన్న, దళిత సంఘం నాయకులు మరియు బీఎస్పీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 136వ జయంతి వేడుకలు



అమరాపురం ఏప్రిల్ 14 సీమవార్త

మండల కేంద్రంలో అంబేద్కర్ 136వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం అంబేద్కర్ స్మృతి వనం నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఇందులో అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని వారు నినాదాలు చేశారు. అనంతరం స్వీట్లు పంచి అంబేద్కర్ జయంతి వేడుకలను జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో అమరాపురం టిడిపి కన్వీనర్ కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, జెడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ప్రసాద్,మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆర్ జయ కుమార్, అంబేద్కర్ స్మృతి వనం అధ్యక్షుడు శివకుమార్ ,నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప ,క్లస్టర్ కన్వీనర్ నవీన్,సింగల్ విండో డైరెక్టర్ దాదా పీర్, మాజీ సర్పంచులు సెకునప్ప, మాజీ ఎంపీటీసీ లింగరాజు, మాజీ డీలర్ సిద్దేశ్వర, వలస కుమార్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి ప్రకటన

- బళ్లారిలో రూ.10 కోట్ల వ్యయంతో సుసజ్జిత గ్రంథాలయం నిర్మించాలని నిర్ణయం

బళ్లారి, ఏప్రిల్ 14 సీమవార్త:

అంబేద్కర్ ఆకాంక్షలను నెరవేర్చడానికి, ప్రతి ఇంట్లో ఒక ఐఏఎస్, ఒక ఐపీఎస్, ఒక ఇంజనీర్, ఒక డాక్టర్, మరియు ఉన్నత విద్య అభ్యసించిన వ్యక్తి ఉండాలి. ఈ లక్ష్యంతో, బళ్లారి నగరంలో అంబేద్కర్ పేరు మీద రూ. 10 కోట్ల వ్యయంతో సుసజ్జిత గ్రంథాలయాన్ని నిర్మించాలని నిర్ణయించినట్లు బళ్లారి నగర ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి తెలిపారు..మున్సిపల్ కళాశాల మైదానంలో మంగళవారం నాడు భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను ప్రారంభిస్తూ ఆయన మాట్లాడారు. మైసూరు దళితులు విద్యలో ముందుండాలనే తమ హక్కుల కోసం వీరోచితంగా పోరాడుతున్నారు, కానీ మన ప్రాంతంలో విద్య లేకపోవడం వల్ల ప్రజలు ఇంకా అమాయకంగానే ఉన్నారు. అందువల్ల, ఈ గ్రంథాలయం ద్వారా బళ్లారి పిల్లలు చదువుకుని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా, ఇంజనీర్లుగా, వైద్యులుగా ఎదగాలి. ఈ ప్రాజెక్టుపై జిల్లా కలెక్టర్‌తో ఇప్పటికే మౌఖికంగా చర్చించినట్లు ఆయన తెలిపారు. అంటరానితనాన్ని కేవలం శారీరకంగా నిర్మూలిస్తే సరిపోదని, అది ఇప్పటికీ ప్రజల మనసుల్లో పాతుకుపోయిందని ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు.
అంబేద్కర్ కేవలం రిజర్వ్ ప్రాంతాలకే రిజర్వేషన్ ఇవ్వలేదని, దళితులు సాధారణ రంగాలలో పోటీపడి ముందుకొచ్చాలన్నదే తన ఆకాంక్ష అని ఆయన అన్నారు.
అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగమే మన అతిపెద్ద ఆయుధం, దాన్ని గౌరవించి దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్దాం. దళితులకు రిజర్వేషన్ అనేది రాజ్యాంగ హక్కు. రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రభుత్వం దళితులకు ఎన్నడూ అన్యాయం చేయదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.
డాక్టర్ బాబు జగజీవన్రామ్ లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ ముండరగి నాగరాజ్ మాట్లాడుతూ, హిందువులకు భగవద్గీత, ముస్లింలకు ఖురాన్, క్రైస్తవులకు బైబిల్ ఉన్నట్లే, భారతీయులందరూ ఒకే గొడుగు కింద నడవడానికి 'రాజ్యాంగం' సర్వోన్నత పవిత్ర గ్రంథమని అభిప్రాయపడ్డారు. 18 ఏళ్లు నిండిన అన్ని కులాలు, మతాల వారికి అంబేద్కర్ సమాన ఓటు హక్కును కల్పించారు. అంబేద్కర్ రచించిన 'రూపాయి సమస్య' అనే వ్యాసం ఆధారంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించబడింది. బ్యాంకింగ్ రంగంలో ఆయన చేసిన కృషిని ప్రశంసిస్తూ, ఆయన ఆర్థిక ఆలోచనల ఫలితంగానే బ్యాంకులు సామాన్యుల గడపలకు చేరాయని, జాతీయం



చేయబడ్డాయని పేర్కొన్నారు. ఈ సందర్భంలో లిడ్కర్ అధ్యక్షుడు ముంద్రగి నాగరాజ్, మేయర్ పి. గాదెప్ప, జిల్లాధికారి కే నాగేంద్రప్రసాద్, జిల్లా ఎస్పీ సుమన్ పన్నేకర్, జెడ్పీ సీఈవో మహమ్మద్ సుమీర్, జిల్లా గ్యారెంటీ యోజన సమితి అధ్యక్షుడు చిదానందప్ప, డా. బి ఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు హెచ్ తిప్పేస్వామి, ఏ డి సి మహమ్మద్ జుబేర, జిల్లా సమాజ కళ్యాణ శాఖ డిడి చిదానందప్ప వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బళ్లారి మహానగర పాలికే కమిషనర్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బుక్కపట్నంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

...వనభోజనాలతో సందడి చేసిన గ్రామస్తులు

పుట్టపర్తి ఏప్రిల్14 (సీమవార్త బ్యూరో) :-



బుక్కపట్నం గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను దళితులు (మాల కులస్తులు) ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. జయంతి సందర్భంగా గ్రామస్తులు కుటుంబ సమేతంగా వనభోజనాలకు తరలివెళ్లారు. కుటుంబాలతో, పిల్లలతో కలిసి ఆహ్లాదంగా గడిపారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ బుక్కపట్నం దళితులు (మాల కులస్తులు) ఐక్యతను చాటుకున్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి.

# గోరంట్ల మండలంలో....28 అంగన్వాడీ సహాయక పోస్టులకు నోటిఫికేషన్ విడుదల.

.... ఏప్రిల్ 20 లోపు దరఖాస్తు చేసుకోవాలి... సిడిపిఓ శాంతిలక్ష్మి.

గోరంట్ల ఏప్రిల్ 14 సీమ వార్త.




గోరంట్ల మండలం లో 28 అంగన్వాడి సహాయకుల పోస్ట్ లకు నోటిఫికేషన్ విడుదల సోమందేపల్లి ప్రాజెక్ట్ పరిధిలోని గోరంట్ల మండలం లో ఖాళీగా ఉన్న 28 సహాయకుల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసినట్టు సీడీపిఓ డాక్టర్ శాంతలక్ష్మి తెలిపారు..ఈ పోస్టులకు అర్హులైన వారు ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఖాళీల వివరాలు కొత్త బోయన్నపల్లి బిసి-ఇ, చిన్నారపల్లి- బిసి-ూా ,మిషన్ తాండ మినీ- ౯ ,గౌని వారి పల్లి మినీ- బీసీఏ , తిప్పరాజు పల్లి మినీ -ఓసి ,బూడిలి తాండ -ఎస్టి, చింతలపల్లి -ఓసి ,పాలసముద్రం మినీ- ఓసి ,బెల్లాల చెరువు మినీ- ఓసి ,మారెడ్డి పల్లి -ఓసి ,దేవులచెరువు- బిసి డి ,రెడ్డిచెరువు పల్లి -ఓసి ,గుత్తివారిపల్లి -ూజ, కోరేవాళ్ళపల్లి -బిసి డి ,కోరేవాండ్లపల్లి- బిసి డి , రాజీవ్ కాలనీ 2- బిసి జు , చింతమానుపల్లి -బిసి ఎ ,పూలచెట్లపల్లి- ఓసి , రాగిమాకులపల్లి మినీ - ఓసి,కమ్మలవాండ్లపల్లి మినీ -ూజ గాజులవాండ్లపల్లి-ఓసి ,జీనంవాండ్ల పల్లి - బీసీఏ , రామన్న గారి పల్లి -ఓసి ,పీపీ తాండ -ఎస్టి , వి. గొల్లపల్లి -ఓసి , కల్లి తాండ -ఓసి ,మల్లాపల్లి -ఎస్సీ 3 , మర్రెడ్డిపల్లి -బిసిడి , బుడ్డపల్లి ఓసి. పోస్ట్ లకు అర్హత ఉన్న లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

# పేదల ఇళ్లలో వెలుగు నింపేందుకే 'సూర్య ఘర్'

....పేదలపై విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించే మహత్తర పథకం,

......కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త తో ఎస్సీ, ఎస్టీలకు పూర్తిగా ఉచిత సోలార్ -- మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం (బత్తలపల్లి) రూరల్ ఏప్రిల్ 14 సీమవార్త :-

బత్తలపల్లి మండలం కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారుల గృహాలకు 2 కిలోవాట్ల ఉచిత సోలార్ రూఫ్‌టాప్ యూనిట్ల ఏర్పాటు పై నిర్వహించిన పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పాల్గొని అదేవిధంగా, లబ్ధిదారులకు మంజూరు పత్రాలన మంత్రి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... దేశంలో పేదలపై పడుతున్న విద్యుత్ భారం తగ్గించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు ఆలోచించి పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ను ప్రవేశపెట్టారని తెలిపారు. విద్యుత్ తీగలు, స్తంభాల వల్ల కలిగే ప్రమాదాలను తగ్గిస్తూ, ప్రతి ఇంటికి సురక్షితంగా మరియు ఉచితంగా విద్యుత్ అందించాలనే లక్ష్యంతో ఈ పథకం అమలులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ పథకం కింద 2 కిలోవాట్ల సోలార్ యూనిట్ ఏర్పాటు కోసం సుమారు ?1,20,000 ఖర్చు అవుతుందని, అందులో కేంద్ర ప్రభుత్వం ?60,000 సబ్సిడీ ఇస్తుందని వివరించారు. మిగతా ?60,000ను రాష్ట్ర ప్రభుత్వం (ఎన్డీఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో) ఎస్సీ, ఎస్టీ వర్గాలకు పూర్తిగా భరించడం వల్ల వారికి ఈ యూనిట్ పూర్తిగా ఉచితంగా అందుతుందని తెలిపారు. ఈ సోలార్ వ్యవస్థ ద్వారా నెలకు సుమారు 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, దీనివల్ల కుటుంబాలు నెలకు సుమారు ?600 వరకు విద్యుత్ బిల్లు ఆదా చేసుకోవచ్చని మంత్రి పేర్కొన్నారు. అదనంగా, వినియోగానికి మించి ఉత్పత్తి అయిన విద్యుత్‌ను డిస్కం కు అమ్ముకోవచ్చని, ఈ విధంగా కుటుంబాలకు అదనపు ఆదాయం కూడా లభిస్తుందని తెలిపారు. అలాగే, ఇంట్లో 150 యూనిట్లు మాత్రమే వినియోగించినట్లయితే మిగిలిన యూనిట్లను విక్రయించడం ద్వారా సంవత్సరానికి వేల రూపాయల ఆదాయం పొందే అవకాశం ఉందని వివరించారు. ఈ పథకం ద్వారా ప్రజలు కేవలం వినియోగదారులుగానే కాకుండా విద్యుత్ ఉత్పత్తిదారులుగా మారే గొప్ప అవకాశాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ పథకం ప్రయోజనం పొందడానికి ప్రజలు కేవలం నమోదు (రిజిస్ట్రేషన్) చేసుకుంటే సరిపోతుందని, అనంతరం సంబంధిత అధికారులు, ఏజెన్సీలు ఇంటికే వచ్చి సోలార్ ప్యానెల్స్, మీటర్లు, ఎలక్ట్రికల్ కనెక్షన్లు పూర్తిగా ఏర్పాటు చేస్తారని తెలిపారు. బీసీ వర్గాలకు కూడా ఈ పథకం కింద అధిక సబ్సిడీలు లభిస్తున్నాయని, ఇతర వర్గాల వారు 3 కిలోవాట్ల వరకు యూనిట్లు ఏర్పాటు చేసుకునే అవకాశంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుండి ?78,000 వరకు సబ్సిడీ పొందవచ్చని మంత్రి తెలిపారు.





అవసరమైన మిగిలిన మొత్తాన్ని డిస్కం ద్వారా రుణంగా పొందే సౌకర్యం కూడా ఉందని వివరించారు. ధర్మవరం నియోజకవర్గంలో ఇప్పటికే పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ పథకానికి నమోదు చేసుకుంటున్నారని, ముఖ్యంగా బత్తలపల్లి మండలంలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇప్పటికే నమోదు చేసుకున్న లబ్ధిదారులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి గ్రామంలో ఈ పథకం గురించి అవగాహన పెంచి, ప్రతి ఇంటిపై సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ పథకం ద్వారా నిరంతర విద్యుత్ సరఫరా, ప్రమాదాల నివారణ, అలాగే అదనపు ఆదాయం పొందే అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. అలాగే రైతుల కోసం పీఎం కుసుమ్ పథకం ద్వారా సోలార్ పంపులు ఏర్పాటు చేసుకుని, విద్యుత్ సమస్యల నుండి బయటపడే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తోందని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి నాడు ప్లాస్టిక్ పూల వాడకాన్ని ఖండిస్తూ కట్టేస్వామి ఆగ్రహం



**బళ్లారి, ఏప్రిల్ 14 సీమవార్త:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని నగరంలోని అంబేద్కర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా దళిత యువ నాయకుడు, కార్యకర్త కట్టేస్వామి విచ్చేసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.
తరువాత మీడియాతో మాట్లాడుతూ, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌పై ఆయన తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధించినప్పటికీ, అంబేద్కర్ విగ్రహం చుట్టూ పూల అలంకరణకు బదులుగా ప్లాస్టిక్ పూలను ఉపయోగించడాన్ని ఆయన ఖండించారు.
దేశం మొత్తానికి ఆదర్శప్రాయుడైన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వంటి ముఖ్యమైన రోజున ఇంతటి నిర్లక్ష్యం ప్రదర్శించడం విచారకరమని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు జిల్లా యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు.

# భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు

యాడికి ఏప్రిల్ (14) సీమ వార్త

యాడికి మండలం రాయలచెరువు గ్రామంలో భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘం అయినటువంటి ఆల్ ఇండియా ఎస్టి వెల్ఫేర్ అసోసియేషన్ సంఘాల ద్వారా ఈ జయంతి పండుగను రాయలచెరువు యాడికి మండలంలోని తాడిపత్రి తాలూకాలో పూలమాలలు వేసి జై భీములు తెలుపుతూ ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మహేష్ ఆల్ ఇండియా ఎస్టి వెల్ఫేర్ అసోసియేషన్ తాడిపత్రినియోజకవర్గ ఇన్చార్జ్ కే చిన్నబాబు యాడికి మండల ఇంచార్జ్ సి చిన్న కులయప్ప శివ అమీర్ శివ రాధాకృష్ణ అనిల్ రహీం అషు ఓబన్న సాయి పండు నరసింహ తదితరులు పాల్గొనడం జరిగింది

